ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 24 | పేజీలు: 4 | వెల: రూ.3/- | మంగళవారం 6 మే 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

## రాజకీయ ఉచ్చులో
# సమిధలు కావద్దు

**రూపాయి అప్పుకూడా పుట్టని పరిస్థితి**
**సమరం కాదు..సంయమనం కావాలి**
**మీకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నాం**
**కలసి పని చేస్తేనే తెలంగాణ బలపడుతుంది**
**ఉద్యోగ సంఘాల సమ్మె ప్రకటనలపై సిఎం రేవంత్**



**హైదరాబాద్, మే 5 (ప్రభాత ఉదయం):** ఖజానా అంతంతమాత్రంగానే ఉన్నా.. ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నామని, అందుకు ఉద్యోగులు సమరం చేస్తారా అని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వంపై సమరమే అంటూ ఉద్యోగ సంఘాలు ప్రకటించడంపై సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా సమరం చేస్తారని ప్రశ్నించారు. తనను కోసినా సరే.. వచ్చిన ఆదాయానికి మించి ఖర్చు చేయలేనని సీఎం స్పష్టం చేశారు. ఓ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన తీవ్ర ఆవేదనతో మాట్లాడారు. ఇక సమరమే అని ఉద్యోగ సంఘాలు ప్రకటిస్తున్నాయి. మీ సమరం తెలంగాణ ప్రజలపైనా?మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా?. కొన్ని రాజకీయ పార్టీలు మాపై ఆరోపణలు చేస్తున్నాయి. ఉచిత విద్యుత్ పేరుతో విద్యుత్ బకాయిలు పెట్టి వెళ్లారు. ప్రభుత్వం అంటే మేం ఒక్కరమే కాదు.. మనమంతా కలిస్తేనే ప్రభుత్వం. మనం పాలకులం కాదు.. సేవకులం. ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే సహకరించాల్సిన ఉద్యోగ సంఘాలే సమరం అంటున్నాయి.
ప్రజలు కష్టాల్లో ఉంటే అండగా ఉండాల్సిన బాధ్యత ఉద్యోగ సంఘాలపై లేదా.. సమస్య ఉంటే చర్చించుకుందామని ఉద్యోగ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా అని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని రాజకీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయి. వారి కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్దన్నారు. కొత్త కోరికలతో ధర్నాలు చేస్తే ఉన్న వ్యవస్థ కుప్పకూలుతుంది. ఉద్యోగ సంఘాలు బాధ్యత మరిస్తే సమాజం సహించదు. అప్పులు పుట్టినా ఏదైనా చేయొచ్చు. కానీ, ఎక్కడా అప్పు పుట్టట్లేదు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది.. స్వీయ నియంత్రణే పరిష్కారం. ప్రభుత్వం మన కుటుంబం.. కుటుంబం పరువును బజారున పడేయొద్దు. ఇప్పుడు కావాల్సింది సమరం కాదు.. సమయస్ఫూర్తి, సంయమనం. తెలంగాణను మళ్లీ కోతుల గుంపునకు అప్పగించొద్దు. నాతో కలిసి రండి.. తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకెళ్దామని రేవంత్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం హయాం లో సమయానికి జీతాలు రాకున్న నోరు విప్పలేదు.. ఇప్పుడు వాళ్ల అడగకముందే జీతాలు ఇస్తోన్న సమరం చేస్తామంటున్నారని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.



## మిస్‌వరల్డ్ పోటీలకు
# కట్టుదిట్టమైన భద్రత

**ఎక్కడా లోపం రాకుండా పటిష్ట ఏర్పాట్లు**
**మే10 నుంచి 31 వరకు పోటీలపై ప్రత్యేక చర్యలు**
**చారిత్రక ప్రాంతాల్లో పర్యటించే వారికి సదుపాయాలు**
**అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, మే 5 (ప్రభాత ఉదయం):** మిస్ వరల్డ్ 2025 పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రపంచ వ్యాప్తంగా 116 దేశాలకు చెందిన యువతులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని, ఎలాంటి లోటుపాట్టు లేకుండా వారికి ఆతిథ్యమివ్వాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.మే 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరిగే ప్రపంచస్థాయి పోటీల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు- చేయాలని పోలీసు అధికారులను అప్రమత్తం చేశారు. తెలంగాణ ఖ్యాతిని విశ్వమంతటా పరిచయం చేసేందుకు ఉపయోగపడే మిస్ వరల్డ్ 2025 వేడుకలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని అన్నారు. పోటీదారులతో పాటు దేశ విదేశాల నుంచి ఈవెంట్ కవరేజీకి దాదాపు 3000 మంది మీడియా ..మిగతా 2లో

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మరణాలు

**ఇవన్నీ ప్రభుత్వ హత్యగానే గుర్తించాలి**
**ఎక్కడా ముందుకు సాగని ధాన్యం కొనుగోళ్లు**
**అకాల వర్షాలతో తడిసిన ధాన్యం కొనాలి**
**అందాలపోటీపై ఉన్న శ్రద్ధ రైతులపైనా పెట్టండి**
**బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు**

**సిద్దిపేట, మే 5 (ప్రభాత ఉదయం):** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న రైతు మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. ఈ మరణాలకు ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి బాధ్యులని అన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రైతు మహోత్సవాలు నిర్వహించడం సిగ్గు చేటుని విమర్శించారు. సిద్దిపేట మార్కెట్ యార్డులో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని సోమవారం నాడు హరీశ్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను పరామర్శించిన అనంతరం హరీశ్‌రావు విరీడియాతో మాట్లాడారు. ఈ ప్రభుత్వానికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ, అన్నదాతల ఆవేదనపై లేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. అందాల పోటీలపై పోటీపడి సమీక్షలు నిర్వహిస్తున్న నాయకులకు, కొనుగోలు కేంద్రాల్లోనే కుప్పకూలుతున్న రైతన్నల గుండె కోత వినిపించడం లేదా? అని ప్రశ్నించారు.సాగునీళ్లు అందించడంలో, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో, కొనుగోలుచేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా ధాన్యం కొనలేదని.. రోజుల తరబడి ధాన్యం కొనుగోలు కోసం ఎదురుచూస్తూ రైతులు దయనీయ పరిస్థితిలో ఉన్నారని హరీశ్‌రావు తెలిపారు. ధాన్యం కుప్పలపైన ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



# ఇప్పుడిప్పుడే గాడిలో ఆర్టీసీ

**ఇప్పుడు సమ్మెతో మళ్లీ వెనకపడేయవద్దు**
**ఉద్యోగాల నియమకాలు..కొత్త బస్సుల కొనుగోళ్ల చేశాం**
**అనేక బకాయిలను కూడా చెల్లించి మేలు చేశాం**
**ఆర్టీసీ కార్మిక సంఘాలకు మంత్రి పొన్నం సూచన**

**హైదరాబాద్, మే 5 (ప్రభాత ఉదయం):** కేసీఆర్ ప్రభుత్వంలో ఆర్టీసీని నిర్వీర్యం చేశారని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. గత పది సంవత్సరాలుగా ఒక్క బస్సు కొనుగోలు చేయలేదని ,ఒక్క ఉద్యోగం కూడా నియామకం చేయలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో సీసీఎస్, పీఎఫ్ పైసలు వాడుకున్నారని విమర్శించారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసి గాడితో పడుతున్న సమయంలో ఆర్టీసీ సమ్మె ప్రతిపాదన సరికాదని అన్నారు. సోమవారం మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌ని ఆర్టీసీ సంఘాల నేతలు కలిశారు.



# కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రోడ్డు కనెక్టివిటీ




**కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి**

**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్, మే 5 (ప్రభాత ఉదయం):** కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కనెక్టివిటీనే లక్ష్యమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో రూ. 3,694.4 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు జరిగాయని, హైవేల విస్తరణ వల్ల రోడ్డు ప్రమదాలు తగ్గాయని.. సమయం తగ్గిందని అన్నారు.తెలంగాణలో హైవేల నిర్మాణ పనులకు...కేంద్రం రూ. 1.25 లక్షల కోట్లు- కేటాయించిందని తెలిపారు. రోడ్డు, రైల్వే, విమాన కనెక్టివిటీ పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. హైవేల విస్తీర్ణం 5 వేల కిలోవిరీటర్లు దాటిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. గడ్కరీతో కలసి ఆయన కాగజ్‌నగర్ సభలో పాల్గొన్నారు.

# రోడ్ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా




**రోడ్డు కనెక్టివిటీతోనే రాష్ట్రభివృద్ధి సాధ్యం**
**రూ.3,900 కోట్ల విలువైన పనులకు ప్రారంభం**
**నీటి సంరక్షణ పథకాలతో రైతులకు మేలు**
**ఈ దశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి**
**కాగజ్‌నగర్ వేదికగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ**

**ఆసిఫాబాద్, మే 5 (ప్రభాత ఉదయం):** తెలంగాణలో రోడ్ల అభివృద్ధి బాధ్యత తనదని..అయితే నీటి సంరోణ ద్వారా భవిష్యత్ తరాలకు మనం నీటి నిల్వలు అందించాల్సి ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈ బాధ్యతను స్వీకరించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మంత్రి గడ్కరీ కోరారు. విదర్భ ప్రాంతంలో నీటి నిల్వల ప్రాజెక్టులు చేపట్టి విజయం సాధించామని అన్నారు. వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులు అనే 4 అంశాలు దేశాభివృద్ధిని నిర్దేశిస్తాయన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో సభావేదికపై నుంచి జాతీయ రహదారులను ఆయన ప్రారంభించారు. రూ.3,900 కోట్ల విలువైన పనులను మొదలుపెట్టి మాట్లాడారు.ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు- చేసిన బహిరంగ సభా వేదిక పైనుంచే 7 జాతీయ రహదారులు ప్రారంభించారు. ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని, భూమికోసం, భుక్తి కోసం.. జిల్లా ప్రజలు ఎన్నో పోరాటాలు చేశారని, ఆదిలాబాద్ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిరదని, ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు.



## అక్రమంగా నివసిస్తున్న వలసదారులను వెనకకు పంపించాలని తాసిల్దార్‌కు బిజెపి ఫిర్యాదు

వరంగల్ మే 5 ,(ప్రభాత ఉదయం బ్యూరో): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆదేశాల మేరకు బిజెపి సంస్థగత మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, తాళ్లపల్లి అర్జున్ ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ మండల తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ , రోహింగ్యా వలసదారులను వెనక్కి పంపించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో పాకిస్తాన్, బంగ్లాదేశ్ , రోహింగ్యా దేశాలకు చెందిన వ్యక్తులు అక్రమంగా నివాసం ఉంటూ, పౌరసత్వం లేని పరిస్థితుల్లో అబద్ధ పత్రాలతో ప్రభుత్వ సేవలను పొందుతున్నారని మాకు సమాచారం అందింది. ఇది రాష్ట్ర భద్రతకు ముప్పుగా మారే ప్రమాదం ఉందని భావిస్తున్నాము. ఈవిధంగా విదేశీ జాతీయులు అక్రమంగా నివాసం ఉండటమే కాకుండా, కొన్ని చోట్ల అక్రమ కార్యకలాపాలలో కూడా పాల్గొంటున్నట్లు సమాచారం ఉంది. ఇది స్థానిక ప్రజల భద్రతకు, సౌకర్యాలకు తీవ్ర నష్టం కలిగించగలదు. అందువల్ల మీ అధికార పరిధిలోని పరిసర ప్రాంతాల్లో ఉన్న ఈ విదేశీ అక్రమ వలసదారులపై వెంటనే విచారణ జరిపి, వారిని గుర్తించడముతో పాటు, కేంద్ర ప్రభుత్వం ఆదేశాలను అనుసరించి వారిని తక్షణమే వెనక్కి పంపించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కు విన్నవించుకోవడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల దీన్ దయాల్, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు గోకికార్ అనిల్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైరి నాగరాజు, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు రాజు, విశ్వకర్మ సెల్ జిల్లా కన్వీనర్ మోహనా చారి, ఆటో సెల్ జిల్లా కన్వీనర్ సుంచు కేశవ్, బిజెపి సీనియర్ నాయకులు గౌడ సదానందం, పుప్పాల రాజేందర్, కాత్యాయని సురేందర్, మండలాల ప్రధాన కార్యదర్శిలు కర్నే వాసుదేవ్, వంచనగిరి రాజ్ కుమార్, సూర శ్రీనివాస్, గోల రాజ్ కుమార్, మండలాల ఉపాధ్యక్షులు పిట్టల వెంకన్న, తాళ్లపల్లి శ్రీనివాస్, రేపల్లె స్వర్ణ, ఐత స్వరూప, మండల కోశాధికారి షోలా పుష్ప , బిజెపి నాయకులు బోడకుంట్ల శివశంకర్, గందే అమర్ మేకల రాజు, ఎస్ డి యాకుబ్, చందా రాజు మరియు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



## రైతులను రాజును చేయడం మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం: ఎమ్మెల్యే నాగరాజు

### శాస్త్రవేత్తల సూచనలతో అత్యధిక దిగుబడి సాధించిన రైతులను సన్మానించిన ఎమ్మెల్యే

వరంగల్ మే 5 ,(ప్రభాత ఉదయం బ్యూరో):ఉమ్మడి వరంగల్ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని నరసింహులగూడెం గ్రామం నందు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన విశ్వ విద్యాలయం వరంగల్ వారి ఆధ్వర్యంలో రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం ద్వారా రైతులకు శాస్త్రవేత్తలు అవగాహన కల్పించే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యేకేఆర్ నాగరాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం లో రైతును రాజు చేయడం లక్ష్యంగా అన్నదాతలకు అవగాహన కార్యక్రమం రాష్ట్ర వ్యాపంగా నిర్వహిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రితుమ్మల నాగేశ్వరరావుకు రైతుల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు చెప్పే అవగాహన అంశాలు విషయాలు తప్పకుండా పాటించాలని అన్నారు.తక్కువ యూరియా వాడండి సాగు ఖర్చును తగ్గించండి. అనవసరం మేరకు రసాయనాలను వినియోగించండి నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి అని పేర్కొన్నారు. రశీదులను భద్రపరచండి కష్టకాలంలో నష్టపరిహారానికి ఉపయోగ పడుతుంది. సాగు నీటిని ఆదా చేయండి భావి తరాలకు అందించండి. పంట మార్పిడి పాటించండి సుస్థిరా ఆదాయాన్ని పొందండి. చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి. అనే అంశాలను తప్పకుండా రైతులు పాటించాలని కోరారు. తొలుత ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన విశ్వ విద్యాలయం వారి సూచనలతో పంట మార్పిడి తో అత్యధిక దిగుబడి సాధించిన రైతులు దేవేందర్, భాస్కర్, వీరారెడ్డి నీ ఎమ్మెల్యే నాగరాజు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ఉమారెడ్డి, అశ్విని, డీఏవో రవీందర్ సింగ్, ఉద్యానవన అధికారి సుస్మిత, టెక్నికల్ అధికారిక కమలాకర్ ఎమ్మార్వో విక్రమ్, ఎంపీడీవో రఘుపతి రెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ సునీల్ కుమార్ స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు గడ్డం సాయి, మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట్ట మహేష్ గౌడ్, పోలపల్లి బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతాం

### జాడి రాజేందర్, చెన్నూరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి



చెన్నూరు, మే 05. (ప్రభాత ఉదయం) : తమ తోటి యువ నాయకుల సహకారంతో ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని చెన్నూరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జాడి రాజేందర్ అన్నారు. సోమవారం రోజున పట్టణంలోని తెలంగాణ తల్లి చౌరస్తాలో రాజేందర్ వాళ్ళ నానమ్మ, తాతయ్యల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్ర ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా చెన్నూరు సీఐ దేవేందర్ రావు హాజరై ప్రారంభించారు. అనంతరం రాజేందర్ మాట్లాడుతూ.. చుట్టు పక్కల గ్రామాల నుండి వస్తున్న ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేశామని, తోటి మిత్రులు, కాంగ్రెస్ సీనియర్ నాయకుల సహకారంతో చలివేంద్రం నిర్వహించేందుకు ముందుకు వచ్చినట్లు రాజేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మిస్‌వరల్డ్ పోటీలకు కట్టుదిట్టమైన భద్రత

మొదటి పేజీ తరువాయి...

ప్రతినిధులు హాజరవుతారని అన్నారు. వివిధ దేశాల నుంచి పోటీలకు వచ్చే వారిని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో స్వాగతించాలని, పోటీలు పూర్తయ్యేంత వరకు ఎక్కడా చిన్న పొరపాటు లేకుండా ఏర్పాట్లు ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను హెచ్చరించారు. పర్యాటక శాఖతో పాటు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, అధికారులు అంతా సమర్థంగా తమకు అప్పగించిన బాధ్యతలు నిర్వహించాలని ఆదేశించారు. మిస్ వరల్డ్ 2025 ఏర్పాట్లపై సోమవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. సీఎంతో పాటు మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, డీజీపీ జితేందర్, సిటీ- పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు, ఏడీజీపీ స్టీఫెన్ రవీంద్రతో పాటు అన్ని విభాగాల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మే 10 నుంచి 31వ తేదీ వరకు వరుసగా జరిగే కార్యక్రమాల షెడ్యూలుకు అనుగుణంగా భద్రతా ఏర్పాట్లు- చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రతి కార్యక్రమానికి ఒక నోడల్ ఆఫీసర్ ను నియమించాలని సూచించారు. మే 10వ తేదీన సాయంత్రం హైదరాబాద్ లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ ప్రారంభోత్సవం నుంచి 31వ తేదీన జరిగే గ్రాండ్ ఫినాలే వరకు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని చార్మినార్, లాడ్ బజార్‌తో పాటు- తెలంగాణ తల్లి, సెక్రెటేరియట్ తోపాటు- రాష్ట్రంలోని



పలు పర్యాటక ప్రాంతాలను మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించనున్న నేపథ్యంలో అవసరమైన రవాణా, వసతులు కల్పించాలన్నారు. అక్కడ భద్రత కట్టు-దిట్టంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అనుకోని అవాంఛనీయ పరిస్థితులు తలెత్తినా వాటిని అధిగమించే ప్రత్యామ్నాయ ప్రణాళికలను అధికారులు రూపొందించుకోవాలని ఆదేశించారు. మహిళా సాధికారతను చాటిచెప్పేలా రాష్ట్రంలో ఐకేపీ మహిళలు నిర్వహిస్తున్న డ్వాక్రా బజార్ సందర్శనతో పాటు, ఉప్పల్ స్టేడియంలో ఐపీఎల్ సెమీఫైనల్స్ తిలకించేందుకు అవసరమైన ఏర్పాట్లు- చేయాలన్నారు. హైదరాబాద్ లో మిస్ వరల్డ్ కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా తగిన ముందస్తు ఏర్పాట్లు- చేసుకోవాలని, ఈదురు గాలులు, వర్షాలు వచ్చినా గ్రేటర్ సిటీ- పరిధిలో ఇబ్బందులు తలెత్తకుండా జీహెచ్ఎంసీతో పాటు- హైడ్రా విభాగాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మిస్ వరల్డ్ కు వచ్చే విదేశీ అతిథులు బస చేసే హోటళ్లతో పాటు- గచ్చిబౌలి స్టేడియం, చార్మినార్, లాడ్ బజార్, చౌమహల్లా ప్యాలెస్, సెక్రెటేరియట్ పరిసర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రజా ప్రతినిధులతో పాటు- వివిధ రంగాల్లో ప్రముఖులను ప్రభుత్వం తరఫున మిస్ వరల్డ్ 2025 ప్రారంభోత్సవానికి ఆహ్వానించాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకులాలు, బీసీ, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూళ్లు, మోడల్ స్కూళ్లు, కస్తూరిబా పాఠశాలలకు చెందిన విద్యార్థులను కూడా ఒకరోజు మిస్ వరల్డ్ వేడుకలు చూపించాలని ముఖ్యమంత్రి చెప్పారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు- చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వేడుకలు జరిగే రోజుల్లో హైదరాబాద్ అంతటా మిస్ వరల్డ్ సందడి కనిపించేలా తోరణాలు, లైటింగ్, హోర్డింగ్ లతో పాటు- సిటీ-లోని ముఖ్యమైన జంక్షన్లు, చారిత్రక ప్రదేశాలను అందంగా అలంకరించాలని అన్నారు.

## ఇష్టపడి చదివితే... బంగారు భవిష్యత్త్ సొంతం

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 5(ప్రభాత ఉదయం)విద్యార్థులు లక్ష్యంగా పెట్టుకొని ఇష్టపడి చదివితే బంగారు భవిష్యత్తు సొంతమవుతుందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గద్వాలలోని పిఎం శ్రీ ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో పదవ తరగతి లో 500 మార్కుల పైనా సాధించిన విద్యార్థులను మరియు ఉపాధ్యాయులను సోమవారం గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి, అభినందించారు. అలాగే 2024-25 విద్యా సంవత్సరం పదవతరగతి ఫలితాల్లో 555 మార్కులు సాధించి జిల్లాలోనే ప్రభుత్వ పాఠశాలల్లో ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థి శివశంకర్ ను శాలువా కప్పి పూల బొకేతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...1000 కి పైగా విద్యార్థులు ఉన్న జిల్లాలోని నాలుగు ప్రధాన పాఠశాలల్లో ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల విద్యార్థులు 88శాతం ఉత్తీర్ణత సాధించడం గర్వకారణం అని అన్నారు. 500 కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులలో 13 మంది అభ్యసన ఉన్నత పాఠశాల విద్యార్థులు కావడం అభినందనీయం అని అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు, గురువులు, జన్మనిచ్చిన ఊరుకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు



డి.వెంకట నరసయ్య, ఉపాద్యాయులు బి. విష్ణు, యువతి, సవరన్న, టిసి నరసింహులు, సునీత బాయి, శివప్రీయ, మహేందర్,ప్రశాంత్ మరియు మహేష్, మధు, విద్యార్థులు పాల్గొన్నారు.



## వాహనదారులకు పాదాచార్లకు నరకంగా మారిన కెపిహెచ్బి రోడ్ నెంబర్ 1, 5

### చిన్నచిన్న వాణిజ్య సముదాయలతో ట్రాఫిక్ జామ్

### కాలనీవాసుల, వాహనదారుల అవస్థలు తీర్చండి


### జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ కి వినతిపత్రం అందించిన మాధవరం కాంతారావు

కూకట్‌పల్లి, మే5 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ వన్ నుంచి జేఎన్టీయూ వరకు ఉన్న వాణిజ్య సముదాయాలు వల్ల కాలనీవాసుల ఇబ్బందులను స్వచ్ఛభారత్ అభియాన్ ఫౌండర్ చైర్మన్ మాధవరం కాంతారావు గమనించారు. రోడ్ నెంబర్ వన్ నుండి జేఎన్టీయూ వరకు ఉన్న అనధికృత వాణిజ్య సముదాయాల వల్ల స్థానికుల రాకపోకలకు, పార్కింగ్ కి ఇబ్బంది కలుగుతుందని, అంతేకాకుండా ఆ వాణిజ్య సముదాయాల్లో రద్దీని ఆసరాగా చేసుకొని పోకిరీలు మహిళలను వేధిస్తున్నారని అన్నారు. అత్యవసర సమయాల్లో గమ్యస్థానాలు చేరుకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యలన్నింటినీ గమనించి మాధవరం కాంతారావు జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ అభియాన్ సభ్యులు శ్రీకర్ రావు, వినోద్ గౌడ్, నర్వ పవన్, తోట రమేష్, సుధా రవి, రేవతి, గోపి, వెంకటరమణ, ఆకుల రాము, లహరి, భగవంత్ రెడ్డి, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు. సమస్యలన్నీ విని తగిన చర్యలు తీసుకుంటామని జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమస్యలపై తగిన చర్యలు తీసుకోని యెడల కాలనీవాసులతో కలిసి ప్రజా ఉద్యమం చేపడతామనీ మాధవరం కాంతారావు హెచ్చరించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

### కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

కూకట్‌పల్లి, మే5 (ప్రభాత ఉదయం) మంచిని మైకులో చెప్పమన్నట్టు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న ప్రజోప కార్యక్రమాలను ప్రజల్లోకి తీసు కెళ్ళి విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. సోమవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విస్తృత స్థాయి సమావేశం, జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమ%శీ% అల్వాల్ సర్కిల్ విబిఆర్ గార్డెన్స్ లో నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన వాటిని,



ఇవ్వని వాటిని కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలది అన్నారు. రాజ్యాంగం మూల స్వరూపాన్ని మార్చాలని చూడడం దారుణమని దీనికి కాంగ్రెస్ పార్టీ అంగీకరించబోదని రమేష్ పేర్కొన్నారు.



## చెట్ల నరికివేతతో ట్రాఫిక్ అంతరాయం!

### ఎండ వేడిమి కి ఇబ్బందులు పడ్డ ద్విచక్ర వాహనదారులు

వరంగల్ మే 5, (ప్రభాత ఉదయం బ్యూరో): వరంగల్ నగర మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం సమీపంలో ట్రాఫిక్ అంతరాయము ఏర్పడింది. ఈ ప్రాంతంలో చెట్లు విపరీతంగా పెరిగి కరెంటు తీగలకు తగులుతుండడంతో కార్పొరేషన్ అధికారులు వాటిని తొలగించే పనులు చేపట్టారు. దీంతో ట్రాఫిక్ అంతరాయము కలగడం తోపాటు ఎండ వేడిమిని ద్విచక్ర వాహనదారులు తట్టుకోకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నట్లు విచారణ వ్యక్తం చేశారు. వేసవికాలంలో ఉదయం వేళ మర్మసులు చేయిస్తే బాగుంటుందని ప్రజలు కోరుతున్నారు.



## ప్రజావాణికి 53 ఫిర్యాదులు

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 5 (ప్రభాత ఉదయం) ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు.కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (53) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ అర్జీలను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు.వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు,ఆర్డీఓ శ్రీనివాస రావు,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు


సబితమ్మ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న కొలన్ సుభాష్ రెడ్డి, జాలిగం చిత్తారి, చెట్టిగారి నరేందర్, రావుల జంగయ్య తదితరులు


సబితా ఇంద్రారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న రాజేంద్రనగర్ కార్పొరేటర్ పి అర్చన జయప్రకాష్


సబితమ్మ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న రాజేంద్రనగర్ సర్కిల్ జర్నలిస్టులు


సబితమ్మ జన్మదినం సందర్భంగా వైద్య పరీక్షలు చేయించుకుంటున్న జర్నలిస్టులు




సబితమ్మ కు అమెరికా నుంచి జన్మదిన శు భాకాంక్షలు తెలుపుతున్న కోట్ల చంద్రకాంత్, కందుకూరి రాజేష్ కుటుంబ సభ్యులు,.




సబితమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న యువ నేత అక్కెం రాఘవేందర్ యాదవ్


శుభాకాంక్షలు తెలుపుతున్న సోమ శ్రీనివాస్ గుప్తా


అమెరికా నుంచి మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న రామస్వామి, చంద్రకళ దంపతులు

బుద్వేల్, మే5(ప్రభాత ఉదయం) : మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం ఆమెను రాజేంద్రనగర్ సర్కిల్ బీఆర్ఎస్ నాయకులు కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సబితా ఇంద్రారెడ్డిని కలసిని వారిలో రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ పి.అర్చన జయప్రకాశ్, నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి, రావుల జంగయ్య, వనం శ్రీరాంరెడ్డి, పొరెడ్డి ధర్మారెడ్డి, అక్కెం రాఘవేందర్ యాదవ్, చెట్టిగారి నరేందర్, జాలిగం చిత్తారి , పచ్చ శ్రీనివాసులు, సోమ శ్రీనివాస్ గుప్తా, ఎడ్లకాడి సూర్యం, బంగి శ్రీను, డి.రమేశ్ ముదిరాజ్, వీర్లపల్లి నవీన్ తదితరులు ఉన్నారు.

**రక్తదాన శిబిరం :**

మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పలువురు యువకులు, బీ ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు . వైద్య శిబిరం లో రక్తపోటు, మధుమేహం కు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు

**అమెరికా నుంచి కోట్ల చంద్రకాంత్, కందుకూరి రాజేష్**

**కుటుంబ సభ్యులు సైతం :**

సబితమ్మ జన్మదినం సందర్భంగా అమెరికాలో ఉన్న సీనియర్ పాత్రికేయులు కోట్ల చంద్రకాంత్ కందుకూరి రాజేష్ కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. సబిత చల్లంగా ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు.

**శుభాకాంక్షలు తెలియజేసిన రాజేంద్రనగర్ జర్నలిస్టులు :**

మనసున్న మహరాణి సబితమ్మ అని రాజేంద్రనగర్ జర్నలిస్టులు ఎ పి చారి, అప్పారెడ్డి గూడెం భీమయ్య, మేకల దామోదర్ రెడ్డి, ఎం ప్రేమ్ రాజ్, ఎం బాలసుబ్రమణ్యం, బుడిగెల బాబురావు, వర్కాల చందు, గద్దె యాదగిరి, కోరని మహేష్, గోంగూర శ్రీనివాస్, యు. శ్రీకాంత్, వినయ్ కుమార్ లు కొనియాడారు.



ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె రవికుమార్

## ప్రజావాణి అంటే పట్టని ప్రజలు

బుద్వేల్ మే5(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా వాణి కార్యక్రమాన్ని ప్రజలు ఉపయోగించుకోవడం లేదు. సోమవారం ఒకే ఒక్క దరఖాస్తు ప్రజా వాణి లో వచ్చింది. హైదర్ గూడ లో తమ స్థలంలో ఇతరులు స్లాబ్ వేస్తున్నారని ఈ ఫిర్యాదు. ఒకే ఒక ఫిర్యాదు వచ్చిందంటే ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి ఏ విదమైన స్పందన వస్తుందో తెలుసుకోవచ్చు. రాజేంద్రనగర్ సర్కిల్ లో అనేక సమస్యలు ఉన్నాయి. చాలా బస్తీలలో రోడ్లు సరిగ్గా లేవు. వీధి దీపాలు వెలుగడం లేదు. రాజేం ద్రనగర్ ప్రధాన రహదారుల్లో రాత్రి వేళలలో చిమ్మచీకటి ఉంటుంది. దోమల బెడద విపరీతంగా ఉంటుంది. ఫాగింగ్ కొట్టడం లేదు. యాంటి లార్వా ఆపరేషన్ జరుగడం లేదు. దీనిపై ప్రజలు ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తే వెంటనే స్పందన ఉంటుంది. ప్రజా వాణి లో వచ్చే ఫిర్యాదులను తప్పకుండ అధికారులు పరిష్కరిస్తారు. అయితే రాజేంద్రనగర్ సర్కిల్ లో జరుగుతున్న ప్రజా వాణి ని ప్రజలు ఉపయోగించుకోవడంలేదనే విషయం ప్రతి సోమవారం వస్తున్న దరఖాసు లను బట్టి తెలుస్తుంది. ప్రజలు ఇప్పటికైనా ప్రజా వాణిని సద్వినియోగం చేసుకుని తమ బస్తీలు, కాలనీలలో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉంది.


రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె రవికుమార్ కు సమ్మె నోటీస్ అందచేస్తున్న వి. జైపాల్ రెడ్డి, టి ఆనంద్ లు

## ఈ నెల 20న కార్మిక చట్టాలను యదావిదిగా అమలు చేయాలని కోరుతు దేశవ్యాప్త సమ్మె

బుద్వేల్, మే5(ప్రభాత ఉదయం) : పోరాడి సాదించుకున్న కార్మిక చట్టాలను యదావిదిగా ఉం చాలని డిమాండ్ చేస్తు ఈ నెల 20న కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టనున్న దేశ వ్యాప్త సమ్మెకు సహకరించాలని ఏఐటీయుసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వి.జైపాల్ రెడ్డి, టి. ఆనంద్ లు కోరారు. ఈ మేరకు సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్ కు సమ్మె నోటీసులు అందజేశారు. 102 సంవత్సరాల నుంచి పోరాడి సాదించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, మిగతా వాటిని నాలుగు కోడ్ లుగా చేశారని ఇది కార్మిక లోకానికి తీరని అన్యాయం అన్నారు. ఈ విదమైన చర్యతో దేశంలో ఉన్న 47 కోట్ల మంది కార్మిక వర్గాలకు అన్యాయం జరుగుతుందన్నారు. ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని దేశ వ్యాప్త సమ్మె చేయనున్నట్లు తెలిపారు.





డాక్టర్ సతేంద్ర కుమార్ మంగ్రోతియా ను సన్మానిస్తున్న కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్. చిత్రంలో ఐ సీ ఏ ఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎం ఎల్ జాట్

డాక్టర్ సతేంద్ర కుమార్ మంగ్రోతియా

## డీ ఆర్ ఆర్ దాన్ 100 రకాన్ని కనుగొన్న డాక్టర్ సతేంద్ర కుమార్ మంగ్రోతియా కు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చే సన్మానం

బుద్వేల్, మే 5(ప్రభాత ఉదయం): సాంబ మసూరి వరి రకాన్ని జన్యు సవరణ ద్వారా తక్కువ వ్యవధిలో అధిక దిగుబడిని అందజేసే డి ఆర్ ఆర్ దాన్ 100 (కమల ) రకాన్ని అభివృద్ధి చేసిన రాజేంద్రనగర్ లోని భారతీయ వాది పరిశోధనా సంస్థ (ఐ ఐ ఆర్ ఆర్) శాస్త్రవేత్త డాక్టర్ సతేంద్ర కుమార్ మంగ్రోతియా ను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ ఆదివారం సన్మానించారు. దీంతో సోమవారం రాజేంద్రనగర్ లోని ఐఐఆర్ ఆర్ లో సంబరాలు చేసుకున్నారు. డీ ఆర్ ఆర్ దాన్ 100 (కమల) రకాన్ని కనుకొన్న శాస్త్రవేత్త రాజేంద్రనగర్ లోని ఐ ఐ ఆర్ ఆర్ శాస్త్రవేత్త కావడం సంతోష కరమని గుర్తు చేసుకున్నారు.


డిప్యూటీ కమిషనర్ రవికుమార్ కు సమ్మె నోటీస్ అందజేస్తున్న ఏఐటియుసి జిల్లా కార్యదర్శి జైపాల్ రెడ్డి

## మే 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం:

### రంగారెడ్డి జిల్లా( ఏఐటీయూసీ) మున్సిపల్ సంఘం యూనియన్ ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి.

రాజేంద్రనగర్, మే 5 (ప్రభాత ఉదయం) భారతదేశ వ్యాప్తంగా మే20తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఈరోజు రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ గారికి రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘం(ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ... కార్మికులు 102 సంవత్సరాల నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కార్మికుల హక్కులను రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలలో 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్లు తెచ్చి కార్మికుల హక్కులను కాల రాస్తున్నది కేంద్ర ప్రభుత్వం, కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలతో 47 కోట్ల మందికి నష్టం కలుగుతున్న సందర్భంలో భారతదేశంలో ఇప్పటికే 27 సార్లు సమ్మెలు చేసి 4 కోడ్లు అమలు కాకుండా ఆపడం జరిగింది. బిజెపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడంతో మళ్లీ 4కోడ్లు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అందులో భాగంగా దేశవ్యాప్తంగా మే 20న సార్వత్రిక సమ్మెను జయప్రదం చెయ్యాలన్నారు. కార్మికులందరూ మే 20 రోజు జరిగే ఒక రోజు దేశ వ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొనేందుకు సహకరించాలని డిప్యూటీ కమిషనర్ ని కోరడం జరిగింది. శాంతియుతంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా సమ్మె చేస్తామని ముందస్తు సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎఐటియుసి మండల కార్యదర్శి టి ఆనంద్, అధ్యక్షులు ఏ సాయిలు, సత్యం, తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుంచి జూన్ 13 వరకు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

### రైతులు పంట దిగుబడి పెంచుకోవడానికి ఈ అవగాహన సదస్సలు

వరంగల్ మే 5, ( ప్రభాత ఉదయం బ్యూరో): రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ప్రారంభించనుంది. రైతులు సైంటిస్టులు గ్రామాలకు వెళ్లి రైతులకు వ్యవసాయ సాంకేతిక పరమైన మెలుకువలు అధిక దిగుబడికి తీసుకోవలసిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించనున్నారు. దీంతో రైతులు పంట దిగుబడి పెంచుకోవడానికి అవకాశం కల్పించబడుతుందని వివరించారు .శాస్త్రవేత్తల టీములో నలుగురు చొప్పున మొత్తం 200 మంది శాస్త్రవేత్తలతో పాటు అగ్రికల్చర్ స్టూడెంట్స్, అధికారులు అభ్యుదయ రైతులు పాల్గొననున్నారు. ఈనెల 5 నుంచి జూన్ 13 వరకు మొత్తం 1200 గ్రామాల్లో ఈ ప్రోగ్రాం నిర్వహించనున్నారు.


ప్రపంచ నవ్వుల దినోత్సవం సందర్భంగా అత్తాపూర్ లక్ష్మీ నగర్ పార్కులో నవ్వుతూ ఆనందంగా గడుపుతున్న పరిసర కాలనీ వాసులు


మాట్లాడుతున్న నేదునూరి కనకయ్య

## నవ్వు బౌతిక, మానిసిక బావోద్వేగాలను తగ్గిస్తుంది

బుద్వేల్, మే5(ప్రభాత ఉదయం): నవ్వుదాం, నవ్విద్దాం, నవ్వులు పంచుదాం, నవ్వు ద్వారా ఆరోగ్యం అని ప్రముఖ వైద్యులు డాక్టర్ వి. కాళి వరప్రసాద్ అన్నారు. ప్రపంచ నవ్వుల దినోత్సవం సందర్భంగా అత్తాపూర్ లక్ష్మీనగర్ జీహెచ్ఎంసీ పార్కులో ఏ, బీ, సీ లాఫింగ్ క్లబ్, యోగా సెంటర్ ఆధ్వర్యంలో సోమవారం నవ్వు యొక్క ప్రాముఖ్యతను చాటిచెప్పారు. నవ్వ కుం డ ఒక రోజు ఉన్నట్లయితే ఆ రోజు వృదా అయినట్లే అన్నారు. నవ్వుల దినోత్సవాలకు అధ్యక్షత వహించిన డాక్టర్ సీతారం మాట్లాడుతూ, నవ్వు మానసిక ధైర్యానికి, ఆత్మవిశ్వాసానికి సాధనం అన్నారు. అత్తాపూర్ యోగా కేంద్రం గురువు బి.సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ, మనిషి ఆరోగ్య సమతుల్యతకు నవ్వు సాధనం అన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి నవ్వు పునాధిగా ఉంటుం డన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఎకనామిక్ ఫోరం అధ్యక్షులు, రచయిత, కాలమిస్ట్ నేదునూరి కనకయ్య మాట్లాడుతూ, నవ్వడం యోగం, నవ్వకపోవడం రోగం లాంటిదన్నారు. హైటెక్ యుగంలో ఉరుకుల పరుగుల జీవితంలో మనసుకు ప్రశాంతతను ఇచ్చేది నవ్వు అని గుర్తు చేశారు. ఏ బీ సీ లాఫింగ్ క్లబ్, అత్తాపూర్ యోగా కేంద్రం కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ బి. భానుమతి మాట్లాడుతూ, భారతదేశం, ప్రపంచానికి యోగా అయుర్వేదం మాత్రమే కాకుండ ప్రపంచానికి నవ్వుల దినోత్సవాన్ని అందించిన ఖ్యాతి దక్కడం గర్వకారణం అన్నారు. అత్తాపూర్ యోగా సెంటర్ కో కన్వీనర్ మహేందర్ మాట్లాడుతూ, నవ్వు కోపాన్ని వదిలిం చుకోవడానికి, ఇతరులను త్వరగా క్షమించడానికి ఉపయోగపడుతుందన్నారు. నవ్వు ప్రపంచంలో మానవాళి మధ్య మెరుగైన సంబందాలు, శాంతియుత సానుకూల దృక్పథం ఏర్పరచడానికి శక్తి బివంతమైన సాధనం అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం మాజీ వైస్ చాన్సలర్ డాక్టర్ పీ.రాఘవరెడ్డి మాట్లాడుతూ, నవ్వు, యోగా తో ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. ఒత్తిడిని తగ్గిస్తుందన్నారు. ఏకకాలంలో బౌతిక, మానసిక భావోద్వేగాలను తగ్గిస్తుందన్నారు. నవ్వితే కోపం, అసూయ, భయం, ఆందోళన, ద్వేషం మాయమౌతాయన్నారు. నవ్వు రోగ నిరోధక శక్తిని పెంచి ఆరోగ్యవంతమైన జీవితాన్నిగడపడానికి ఖర్చు లేని గొప్ప పెట్టుబడి అన్నారు. కార్యక్రమంలో ఉపన్యాసకులను సన్మానించారు.

# ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న రాజేంద్రనగర్ జర్నలిస్టులు


ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ కు భారీ గజ మాల వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న పలుగుచెరువు మహేష్, రగడం పల్లి శ్రావణ్ లు


ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న చెరుకు అమరేందర్ తదితరులు


ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ కు జన్మదిన శు భాకాంక్షలు తెలుపుతున్న హనుమాన్ నగర్ బస్తీ ప్రజలు


శుభాకాంక్షలు తెలిపిన మహ్మద్ గౌస్ అలీ

బుద్వేల్, మే5(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన టి.ప్రకాశ్ గౌడ్ జన్మదిన వేడుకలు సోమవారం మైలార్దేవుపల్లి లోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు ఆయనను కలసి జన్మధిన శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. ప్రకాశ్ గౌడ్ ను కలసిన వారిలో నాయకులు పలుగుచెరువు మహేశ్, రగడంపల్లి శ్రావణ్, అనుముల జాన్ పాల్, ఎన్.దనుంజయ, బొక్క ప్రభాకర్ రెడ్డి , బాస శ్రీనివాస్, శ్రావణ్, షేక్ నిసార్, అక్కిరాజు రాధేశ్యామ్, కె.క్రిష్ణమాచారి, సయ్యద్ ముజమ్మిల్ అహ్మద్, తెలంగాణ పవర్ ఇంజనీర్ అసోసియేషన్ అధ్యక్షులు పి.రత్నాకర్రావు, ప్రధాన కార్యదర్శి పి.సదానందం లు ఉన్నారు.

**ప్రకాష్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలియజేసిన రాజేంద్రనగర్ జర్నలిస్టులు :**

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ కు రాజేంద్రనగర్ జర్నలిస్టులు ఎ పి చారి, అప్పారెడ్డి గూడెం భీమయ్య, మేకల దామోదర్ రెడ్డి, ఎం ప్రేమ్ రాజ్, ఎం బాలసుబ్రమణ్యం, బుడిగెల బాబురావు, వర్కాల చందు, గద్దె యాదగిరి, కోరని మహేష్, గోంగూర శ్రీనివాస్, యు. శ్రీకాంత్, వినయ్ కుమార్ లు కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.

**బ్యాండు మేళాలతో ఊరేగింపుగా వచ్చి....**

వివిధ బస్తీల నుంచి బ్యాండు మేళాలతో, నృత్యాలతో ర్యాలీ గా వచ్చి ప్రజలు ప్రకాష్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి ప్రకాష్ గౌడ్ జన్మదిన సందర్భంగా తెలంగాణ పవర్ ఇంజనీర్ అసోసియేషన్ అధ్యక్షులు పి రత్నాకర్ రావు, ప్రధాన కార్యదర్శి పి సదానందం లు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు





## కన్హా శాంతి వనంలో బయో చార్కోల్ సెంటర్‌ను ప్రారంభించన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి , మే 5 (ప్రభాత ఉదయం) సోమవారం నందిగామ మండలం చేగూర్ గ్రామం, కన్హా శాంతి వనంలోని రామచంద్ర మిషన్ సందర్శనకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ విచ్చేసిన సందర్భంగా ఎంపిలు కొండా విశ్వేశ్వర రెడ్డి, డి.కె.అరుణ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కోమటి రెడ్డి వెంకట రెడ్డి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, స్థానిక శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి స్వాగతం పలికారు. కన్హా శాంతి వనంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ బయో చార్కోల్ సెంటర్ ను ప్రారంభించారు. బయో చార్కోల్ పంటకు బలాన్ని చేకూర్చి అధిక దిగుబడిని ఇస్తుందని రామచంద్ర మిషన్ అధ్యక్షులు కమలేష్ పటేల్ (దాజీ ) ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి వివరించారు. రైతులకు బయో చార్కోల్ ను తయారు చేసే విధానాన్ని ఇక్కడ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం నితిన్ గడ్కరీ కన్హా శాంతి వనంలో రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో పెంచుతున్న మొక్కలను పరిశీలించారు.



## భరత్ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలపై కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పాదయాత్ర

కూకట్‌పల్లి, మే5 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ భరత్ నగర్ కాలనీ ఎస్సీ నగర్ లో నెలకొన్న స్థానిక సమస్యలపై సోమవారం సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్రలో భాగంగా స్థానికులనుండి మంచినీటి లో ప్రెషర్, విద్యుత్ వైర్లు కిందకు వేలాడుతునాయని, ఇంటి కిరాయిదారులు వాహనాలు ఇంటి బయట పెట్టడం వల్ల రాకపోకలకు ఇబ్బంది జరుగుతుందని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకొని వచ్చారు. కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యుత్ వైర్లకొరకు టీఎస్ పిడీసీఎల్ అధికారులతో పర్యటించి అంచనా వేయించడం జరిగిందని, బడ్జెట్ ను బట్టి పనులు ప్రారంభిస్తామని, ఇంటి యజమానులతో కలిసి పార్కింగ్ సమస్యను పరిష్కరించుకోవాలని, త్రాగునీరు లో ప్రెషర్ సమస్య పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ నగర్ అధ్యక్షులు కార్తీక్, ప్రధాన కార్యదర్శి వినోద, మాజీ అధ్యక్షురాలు జ్యోతి గౌడ్, రాములు గుప్తా, సంతోష్, కృష్ణారెడ్డి, రాజేష్ శ్రీను ప్రభు, ప్రవీణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణానికి 2,51,116 రూపాయల విరాళం అందజేసిన దాతగ కలకొండ మణిమాల రవిప్రకాష్

కొత్తకోట, మే5(ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణంలో నిర్మిస్తున్న శ్రీ హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణానికి హైదరాబాద్ లో స్థిరపడిన కొత్తకోట మం' కనిమెట్ట గ్రామ వాస్తవ్యులు కలకొండ మణిమాల రవిప్రకాష్ దంపతులు 2,51,116 ( రెండు లక్షల యాభై ఒక్కవెయ్యి నూట పదహారు రూపాయలు ) విరాళం ప్రకటించారు .విరాళాన్ని అయ్యప్ప సేవాసమితి అధ్యక్షులు ధూపం నాగరాజు కి అందజేశారు. కొత్తకోట పట్టణ ప్రభుత్వ పాఠశాలలో 1987-88 బ్యాచ్ కు చెందిన మణిమాల వారి మిత్రబృందం ధూపం నాగరాజు , పొగాకు రాఘవేంద్ర ప్రసాద్ , నారాయణ్ దాస్ విష్ణుమోహన చారి , భీమ అమృత రవి , గుడిబండ నాగిరెడ్డి , ప్రముఖ మేకప్ మెన్ వేణు , నరహరి చారి , గన్నోజి వెంకటేష్ , మురళి , తాజ్ మోల్ , వసంత లక్ష్మి, మంజుల భవాని, చంద్రకళ ల సూచన మేరకు వారి మిత్రబృందం చేతుల మీదుగా అందజేశారు, ఈ సందర్భగా అయ్యప్ప సేవాసమితి సభ్యులు వారిని శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రజావాణి ద్వారా బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

### జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు



గద్వాల జిల్లా ప్రతినిధి, మే 5 (ప్రభాత ఉదయం)ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే ప్రజావాణి ద్వారా బాధితుల సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు తెలిపారు. సోమవారం ప్రజావాణి పురస్కరించుకొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 08 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని, బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ రోజు వచ్చిన పిర్యాదులలో చీటింగ్ కు సంబంధించి -02 పిర్యాదులు,భూ వివాదాలకు సంబంధించి -01 పిర్యాదు, గడ్డివాము కు నిప్పు అంటుకోవడం పై అనుమానాలు ఉన్నాయని -01, ఇతర అంశాలకు సంబంధించి - 04 ఫిర్యాదులు అందయాని జిల్లా ఎస్పీ వెల్లడించారు.

# రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
### కార్యకర్తల కష్టంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది
### పార్టీ కోసం పనిచేసిన వారికే పదవులు
### బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో అత్యధిక అప్పులు
### బీఆర్ఎస్, బీజేపీ అబద్ధపు ప్రచారాలను తిప్పి కొట్టాలి
### 20 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న ఎన్నో సమస్యలు సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పరిష్కారం



వరంగల్ మే 5 ,(ప్రభాత ఉదయం బ్యూరో): ఉమ్మడి వరంగల్ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్స్ లో స్థానిక శాసనసభ్యులు యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత, నిర్మాణ సన్నాహక సమావేశానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ కార్యకర్తల కష్టంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఎలాంటి పదవులైన ముందుగా పార్టీ కోసం పనిచేసిన వారికే దక్కుతాయని అన్నారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో అత్యధిక అప్పులు చేశారన్నారు. అయినప్పటికీ ఆ అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు కడుతూనే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని ఎంపీ తెలియజేసారు. బిజెపి బీఆర్ఎస్ పార్టీలు తోడు దొంగలని ఎద్దేవా చేశారు. కేసీఆర్ చేసిన అప్పుల కుప్పకి రాష్ట్రనికి ఇప్పుడు ఎక్కడా అప్పు పుట్టడం లేదన్నారు. బీ ఆర్ ఎస్ పార్టీకి ఉన్న బలం అవినీతి సొమ్ము ఒక్కటే అని ఆ బలంతోనే సోషల్ మీడియా ద్వారా కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ బీజేపీ అబద్ధపు ప్రచారాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. బీ ఆర్ ఎస్ పదేళ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. వరంగల్ జిల్లాలో దాదాపు 20 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న ఎన్నో సమస్యలను రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇప్పుడు పరిష్కరించుకుంటున్నామని ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు. మామునూరు ఎయిర్ పోర్టు, కోచ్ ఫ్యాక్టరీ, టెక్స్ టైల్ పార్క్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోనే సాధ్యమైందని ఎంపీ స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ, రైతులకు 2 లక్షల దాకా రుణమాఫీ వంటి అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీని మరింత పట్టిష్టం చేయాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. 2029 ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ధ్యేయంగా ప్రతి ఒక్క కార్యకర్త ఒక్కొ సైనికుడిలా పని చేయాలని అన్నారు. పాలకుర్తి శాసన సభ్యురాలు నాకు అత్యంత ఆత్మీయురాలని ఎంపీ అన్నారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. వారికి మరింత బలం చేకూర్చే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపి లక్ష్యంగా ప్రతి ఒక్కరం కృషి చేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, భరత్ చంద్రారెడ్డి, ఎర్రబెల్లి స్వర్ణ, జనగామ జిల్లా అబ్జర్వర్లు అద్దంకి దయాకర్ రావు, బక్కిని లింగం యాదవ్, మహబూబాబాద్ జిల్లా అబ్జర్వర్లు నాగేశ్వరరావు, రవళి రెడ్డి, వరంగల్ జిల్లా అబ్జర్వర్లు అమీర్ అలీ ఖాన్, రవిచంద్ర గారు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టంలోని అప్పీలు ద్వారా భూ సమస్యలకు పరిష్కారన్న ఎమ్మెల్యే నాగరాజు

### ప్రజా ప్రభుత్వం ప్రజల వద్దకే పాలనలో భాగంగా రైతుల కోసం గ్రామాలకు తరలివచ్చిన అధికారులు




వరంగల్ మే 5, ( ప్రభాత్ ఉదయం బ్యూరో): భూభారతి నూతన రెవెన్యూ చట్టం అమల్లో భాగంగా వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసి, సోమవారం మండలంలోని బండవుతాపురం, కొత్తపల్లి గ్రామాల్లో జరిగిన రెవిన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. భూ భారతి రెవెన్యు సదస్సులో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలను పరిశీలించి, రైతులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి అధికారులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ ద్వారా అనేకమంది పేద రైతులు ఇబ్బందులకు గురయ్యారని వేల ఎకరాల భూములు గల్లంతయ్యాయని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకురానున్న భూభారతి చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు. లోపభూయిష్టంగా ఉన్న ధరణి వల్ల పట్టా జారీలో ఏదేని పొరపాటు జరిగితే అప్పీలు చేయడానికి ఆవకాశం లేదని, రైతులు సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని దానివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం సీనియర్ అధికారులతో అన్ని రాష్ట్రాల్లో విచారణ చేసి సులువైన పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. భూములు కొన్నా, అమ్మినా లైసెన్స్ సర్వేయర్ ద్వారా హద్దులతో మ్యాపు తయారు చేసి పట్టాదారు పాసు పుస్తకాల్లో నమోదు చేస్తారని తద్వారా భూమి గుర్తింపుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. తహసీల్దార్ ద్వారా ఏదేని పొరపాటు జరిగితే ఆర్డిఓ, ఆర్డిఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి భూ ట్రిబ్యునల్ నకు వెళ్ళడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఉచిత న్యాయ సహాయ సేవలు అందించడానికి అవకాశం కల్పించారని అన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31వ తేదీన రికార్డుల నవీకరణలను చేయడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ఆధార్ ఎలా ఉందో అలానే భూములకు భూదార్ జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుల్లో దరఖాస్తు చేసుకున్న వారికి దరఖాస్తులను పరిశీలించి వచ్చే నెల జూన్ 2 న పట్టా పాస్ పుస్తకాలను అందజేయనున్నట్లు ఎమ్మెల్యే నాగరాజు సభ ముఖంగా తెలిపారు.అలాగే మీకు ఏ సమస్య నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయసాగర్, మార్కెట్ ఛైర్మన్ వెంకటయ్య , మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎద్దు సత్యం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజిరెడ్డి, గ్రామ పార్టీల అధ్యక్షుడు దశరథం, రెవిన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరలు పాల్గొన్నారు.

## పహల్గమ్ ఉగ్రదాడి హిందూ సమాజంపై జరిగిన దమనకాండ

### అక్రమ వలసదారులు భారత్ దేశాన్ని వీడాల్సిందే
### బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి




కూకట్‌పల్లి, మే5 (ప్రభాత ఉదయం) పహల్గమ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత ప్రభుత్వం ప్రతిచర్యలకు పూనుకుంది. ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేయడమే లక్ష్యంగా పనిచేస్తుంది. ఇప్పటికే సింధూ నది జలాలను నిలిపివేయడంతో పాటు భారత దేశంలో ఉంటున్న పాకిస్థానీయుల వీసా గడువును కుదించిన సంగతి తెలిసిందే, ఇక గడువు ముగిసిన తర్వాత కూడా పెద్ద సంఖ్యలో ఉంటున్న పాకిస్థానీయులు, బంగ్లదేశీయులు, అక్రమ చొరబటులైన రోహ్యాంగులను వెంటనే భారతదేశాన్ని వీడాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ కూకట్ పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమానికి బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ జెండాలు, ఫ్లెక్సీలు, ప్లెకార్డులు పట్టుకొని ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ పహల్గమ్ ఘటన దురదృష్టకరమనీ, ఇది హిందూ సమాజంపై జరిగిన దమనకాండ అని వ్యాఖ్యానించారు. దేశంలో ఎక్కడ ఉగ్రదాడి జరిగినా దాని మూలాలు పాకిస్థాన్ దేశంతో సంబంధాలు ఉంటున్నాయని, అందుకే మోదీ ప్రభుత్వం ఉగ్రవాదం విషయంలో కఠినంగా వ్యవహరిస్తొందని అన్నారు. వీసా గడువు ముగిసిన తర్వాత కూడా పాకిస్థానీయులు, బంగ్లదేశీయులు, అక్రమ చొరబటులైన రోహ్యాంగులను ఇంకా భారత దేశంలోనే ఉండడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భేషరతుగా భారతదేశాన్ని వీడాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో చొరవ తీసుకుని అక్రమ వలసదారులను వెనక్కి పంపాలని ఇది మన దేశ భద్రతకు సంబంధించిన విషయమని, భారత పౌరులందరూ ఈ సందర్భంగా బాధ్యతగా వ్యవహరించాలని అనుమానాస్పద వ్యక్తుల ఎవరైనా ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డెపల్లి రాజేశ్వరరావు, నాయినేని సూర్యప్రకాష్ రావు, అర్శనపల్లి సూర్యారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి యంజల పద్మయ్య, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచేర్ల మహేందర్, రాష్ట్ర, జిల్లా, అసెంబ్లీ డివిజన్ స్థాయి బీజేపీ, బీజేవైయం నాయకులు, కార్యకర్తలు, మోర్చాల విభాగాల ప్రతినిధులు , తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ప్రమాదకరంగా మారిన మ్యాన్ హెూల్‌ను తక్షణమే నూతన కవర్ ఏర్పాటు చేయాలి

### అధికారులకు సూచించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

కూకట్‌పల్లి, మే5 (ప్రభాత ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ప్రధానరహదరిలో మహాత్మాగాంధీ నగర్ వద్ద మ్యాన్ హెూల్ మూత పగిలి వాహనదారులకు ప్రమాదకరంగా మారిందని స్థానిక వాసులు సమస్యను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. కార్పొరేటర్ సమస్యను స్వయంగా పరిశీలించి వెంటనే నాలా లోని షిల్టు ను తొలగించి నూతన కవర్ ఏర్పాటుచేయాలని జిహెచ్ఎంసి సిబ్బందిని ఆదేశించారు. వెంటనే స్పందించి సమస్యను తక్షణమే పరిష్కరించిన కార్పొరేటర్ కి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో చిన్నోళ్ల శ్రీనివాస్, మల్లేష్, అశోక్, ఫారూఖ్, కటికరవి, నాగార్జున, శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యలు అధికారులు సత్వరమే పరిష్కరించాలి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే5(ప్రభాత ఉదయం) సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి జిల్లా పరిషత్ సిఈఓ కృష్ణారెడ్డి, కలెక్టరేట్ ఎఓ సునీల్ ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కారించాలని జిల్లా పరిషత్ సిఈఓ అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (51) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ శాఖ %-% 30, ఇతర శాఖలకు %-% 18 మొత్తం 48 దరఖస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608